www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను ఆసక్తి
ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి
చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| సంపుటి : 13 | సంచిక : 240 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 19 బుధవారం,నవంబర్,2025 | పేజీలు : 4+4 | ₹ 3 |
| Volume : 13 | Issue : 240 | Rangareddy | Editor : Yela.Purushotham | 19 Wednesday,November,2025 | Pages : 4 +4 | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# కాళ్లకల్ ఇండస్ట్రియల్ ఏరియాలో సాయంత్రం తర్వాత భారీ పొల్యూషన్

## కిసాన్ ఇండస్ట్రియల్ కంపెనీ విషవాయువులతో గ్రామస్తులు ఇబ్బందులు

## పొల్యూషన్ శాఖ, ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్, గ్రామ సెక్రటరీ వెంటనే చర్యలు తీసుకోవాలని వేడుకున్న ప్రజలు



మెదక్ బ్యూరో/ నగర నిజం.: జిల్లా మనోహరాబాద్ మండలంలోని కాళ్లకల్ గ్రామంలో ప్రతి రోజు సాయంత్రం ఆరు గంటలు దాటిన తర్వాత ఇండస్ట్రియల్ ఏరియాలో తీవ్రమైన కాలుష్యం ఏర్పడుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కిసాన్ ఇండస్ట్రియల్ కంపెనీ నుండి వెలువడుతున్న విషవాయువుల వల్ల గ్రామంలోని ప్రజలకు శ్వాసకోశ సమస్యలు, దుర్వాసన, కళ్లకు ఎర్రబారడం వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.ఈ విషయాన్ని గ్రామస్తులు వాట్సాప్ ద్వారా మీడియాకు పంపిన సందేశంలో వెల్లడించారు. వెంటనే స్పందించి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని పొల్యూషన్ కంట్రోల్ అధికారులు, ఫ్యాక్టరీస్ విభాగం ఇన్స్పెక్టర్, గ్రామ సెక్రటరీ, ఈఓలకు గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.గ్రామ స్థాయిలో అనేక కుటుంబాలు ఈ విషవాయువుల ప్రభావంతో రోజువారీ జీవితంలో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారుల తక్షణ స్పందన అవసరం ఉన్నదని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# 'ఆయిల్ ఫామ్ పంటపై రైతులకు అవగాహన సమావేశం'



రాయికల్ నవంబర్ 18 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో మంగళవారం రైతులకు ఆయిల్ ఫామ్ పంటపై రైతులకు జగిత్యాల నియోజకవర్గ ఉద్యాన అధికారి కందుకూరి స్వాతి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉద్యాన అధికారి మాట్లాడుతూ.... ఆయిల్ ఫామ్ పంటతో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చు అని, ఆయిల్ ఫామ్ పంటకు మార్కెట్లో మంచి ధర ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో ముక్తేశ్వర్, ఏ ఈ ఓ రాజేష్ పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో డీఎస్పీ నరేందర్ గౌడ్ సమీక్షా సమావేశం



తూప్రాన్, 19 నవంబర్ 2025, (నగర నిజం) :తూప్రాన్ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని సీఐలు, ఎస్సైలతో డీఎస్పీ నరేందర్ గౌడ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. అక్టోబర్ నెలలో నమోదైన కేసులను పరిశీలించిన డీఎస్పీ, చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్న విచారణలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఇంకా అమలు కాని ఎన్ బి డబ్ల్యూలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రాపర్టీ నేరాల డిటెక్షన్ వేగవంతం చేయాల్సిన అవసరాన్ని పేర్కొంటూ, అప్పగించబడిన విచారణలను నిర్లక్ష్యం చేయకుండా క్రమపద్ధతిలో ముందుకు తీసుకెళ్లాలని స్పష్టమైన సూచనలు ఇచ్చారు.ఇటీవల తూప్రాన్ సబ్‌డివిజన్‌లో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రమాద బాధిత ప్రాంతాల్లో పర్యవేక్షణను పెంచాలని, అవసరమైతే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డీఎస్పీ సూచించారు. రోడ్డు భద్రతకు సంబంధించి తగిన చర్యలు తీసుకునేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.పోలీస్ స్టేషన్లలో రికార్డులను సక్రమంగా నిర్వహించడం, విచారణలను త్వరితగతిన పూర్తి చేయడం, ప్రజా భద్రతను ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవడం వంటి అంశాలపై మార్గదర్శకాలు వెల్లడించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని శాంతి భద్రత చర్యలకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.మొత్తంగా శాఖల పనితీరును సమీక్షించిన డీఎస్పీ నరేందర్ గౌడ్, ప్రజా భద్రత సాధనలో కఠినంగా పని చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

# వలిగొండలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కుమారుడి వివాహ రిసెప్షన్‌కు ఇద్దరు ఎమ్మెల్యేలు హాజరు





వలిగొండ : నవంబర్ 18 (నగర నిజం)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ముద్దపురం క్రాస్‌రోడ్‌లోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సామ సరస్వతి రాం రెడ్డి గారి కుమారుడు సామ సూర్య ప్రకాష్ రెడ్డి – మానస వివాహ రిసెప్షన్ వేడుక ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఇద్దరు ప్రముఖ ప్రజా ప్రతినిధులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఆలేరు నియోజకవర్గ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,అలాగే మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక అతిథులుగా విచ్చేశారు.వేదికపైకి చేరుకున్న ఇద్దరు ఎమ్మెల్యేలను నిర్వాహకులు ఘనంగా ఆహ్వానించారు. అనంతరం నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన వారు "దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలి" అని ఆశీర్వచనాలు అందించారు.ప్రాంతీయ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఒకే కుటుంబంలా ఈ వేడుకను విజయవంతం చేయడం ఆనందకరమని ఎమ్మెల్యేలు వ్యాఖ్యానించారు.కార్యక్రమంలో వలిగొండ మండల కాంగ్రెస్ నాయకులు పాశం సత్తిరెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి బత్తిని సాదేవ్, పల్సం సతీష్, పులిపలుపుల రాములు, పీసారి వెంకటరెడ్డితో పాటు పలువురు ప్రజా నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నగరనిజం

# జిల్లా అనుబంధం

# శంషాబాద్ విమానాశ్రయంలో ఏఐసీసీ నేత సచిన్ సావంత్‌కు ఘనంగా స్వాగతం పలికిన బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్

**రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన కాంగ్రెస్ జాతీయ పరిశీలకుడు సచిన్ సావంత్**
**ఎయిర్పోర్టులో స్వాగతం పలికిన బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, గడ్డం శేఖర్ యాదవ్**
**సచిన్ సావంత్ ను ఘనంగా సన్మానించిన బొర్రా జ్ఞానేశ్వర్, గడ్డం శేఖర్ యాదవ్**







రాజేంద్రనగర్,నవంబర్ 18(నగరనిజం ప్రతినిధి):రెండు రోజుల పర్యటనల నిమిత్తం రాష్ట్రానికి విచ్చేసిన జాతీయ కాంగ్రెస్ పార్టీ పరిశీలకుడు సచిన్ సావంత్ కు శంషాబాద్ విమానాశ్రయంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి.మంగళవారం నాడు హైదరాబాద్ చేరుకున్న సచిన్ సావంత్ కు తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో పాటు శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఘనంగా స్వాగతం పలికారు. ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు తొలిసారిగా ఆయన రాష్ట్ర పర్యటనకు విచ్చేశారు. దీంతో రెండు రోజుల పర్యటన నిమిత్తం మంగళవారం నాడు హైదరాబాద్ నగరానికి విచ్చేసిన సచిన్ సావంత్ కు శంషాబాద్ విమానాశ్రయంలో తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో పాటు శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ తదితర కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. తొలిసారిగా రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన సచిన్ సావంత్ కు వారు అపూర్వ రీతిలో స్వాగతం పలికారు. ఈ మేరకు కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో పాటు శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ సచిన్ సావంత్ కు శాలువా కప్పి తెలంగాణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు గుంటి ప్రవీణ్ అలియాస్ మిట్టు, బొబ్బిలి శేఖర్ ముదిరాజ్,బొబ్బిలి ఉమామహేశ్వర్ ముదిరాజ్ తదితర పార్టీ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అత్యంత ఆర్థిక,అరాచక, మను వధ,సామ్రాజ్యవాద ఏజెంట్ పేదల రక్తం తాగే నరేంద్ర మోడి

## సీపీఐ ( ఎమ్ ఎల్) సీపీ పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్



హైదరాబాద్ నవంబర్ 18 (నగరనిజం): నిత్యం అడవి లో రక్తం ఏరులు పారిస్తున్న కాగితపు పులి దేశ ప్రధాని మోడి ,మోదీ తాబేదార్ల,చంద్రబాబు నాయుడు,పవన్కళ్యాణ్, రేవంత్ రెడ్డి, హేమంత్ సోరేన్ , విష్ణును దేవ్ సాయి. మోహన్ చరణ్ మాజీ వివిధ రాష్ట్రాల ముఖ్య మంత్రులు అడివి బిడ్డల రక్తంతో చేతులు కడుకుంటున్నారని సీపీఐ ( ఎమ్ ఎల్) సీపీ పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ విమర్శించారు. దేశ సరి హద్దు బలగాలతో,పాటు , నక్సల్ ఏరివేత పేరుతో ప్రత్యేక పోలీసు బలగాలను దేశం మొత్తం నింపి నక్సల్స్ రహిత భారత అఖండ హిందూస్తాన్ నక్సల్స్ రహిత దేశంగా మారుస్తామని అంటున్న మోడీ%ဖ% కో కు అది సాధ్యం కాదని చరిత్ర నిరూపిస్తూ ఉన్నది, దోపిడి ఉన్న%శీ% త కలము ప్రతిఘటన పోరాటాలు ఏదో రూపాన ఉంటాయని కొంత మంది నక్సల్స్ లొంగిన్నంత మాత్రాన,మరి కొంత మంది నక్సల్స్ ను పట్టుకొని చిత్ర హింసల తర్వాత వారిని కాల్చి చంపి ఎన్కౌంటర్ కతలు అల్లుతున్నారని మల్లేపల్లి ప్రభాకర్ మండి పడ్డారు , నీవు,కాల్చిన,కూల్చిన, నీ దళారీ ,పెట్టుబడి,దానస్వామ్య,భూస్వామ్య వ్యవస్థ ను కూల్చడం శాస్త్రీయ సత్యం నీవు కాల్చినా వారే నిన్ను కూల్చడానికి పీడిత ప్రజల పక్షాన నిలబడి,తలబడుతారని అన్నారు. అడవిని,అందులోని బిడ్డలను కాందిశీకులుగా మార్చి, అదానీ చేతిలో అడవి పెట్టుకున్న మోదీ%ဖ%కో ప్రజల ఆక్రోశని చవి చూడాల్సి ఉంటుందన్నారు , నీ రాజ్యాంగం లో రా సుకున్న ప్రజల మౌలిక హక్కులైన కుడు,గూడు, విద్యా,వైద్యం, ఉపాధి,కల్పించలేని మోదీ సర్కారుకు ఆదివాసులను చంపే హక్కు నీ కూన్ ఈ ఎవ్వరించారని ప్రశ్నించారు.బ్రాహ్మణీయ,మనువాద సామ్రాజ్య వాద పెట్టుబడి దార్ల సామ్రాజ్యం కూల్చివేత కోసమై కమ్యూనిస్టులు,విప్లవకారులు,ప్రగతిశీల శక్తులు, ప్రజల విముక్తి కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.

# ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము ఆధ్వర్యంలో 24వ రోజు నిత్యాఅన్నదానం

## అన్నదాత ప్రభులు పడిపూజ, రావు భాస్కర్ రావు రూప కుటుంబ సభ్యులు



మన్సూరాబాద్ ,నవంబర్ 18, (నగరనిజం) : మన్సూరాబాద్, సహారా రోడ్ లోని శ్రీ మహా గణపతి,సుబ్రహ్మణ్య, లలితా కామేశ్వర స్వామి, శ్రీ దాసాంజనేయ, నవగ్రహ సహిత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము, ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము సౌజన్యంతో నిత్యా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వీరి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలు ఆధ్వర్యంలో సుమారుగా 500 మంది అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ... నిత్యాన్నదానం కి సహకరించిన అన్నదాత ప్రభులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కమిటీ సభ్యులు కోరారు.

# శ్రీ అయ్యప్ప టూర్స్ ఆధ్వర్యంలో యాత్రకు ఏర్పాట్లు

యాత్ర బయలుదేరే స్థలం : శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం, మనసురాబాద్, ఎల్‌బీ నగర్, హైదరాబాద్.

**వివరాలు నమోదు కోసం**

**ఫోన్ నెంబర్స్: 80196 95959, 79957 92539, 91824 05353**

శ్రీ అయ్యప్ప స్వామి భక్తుల కోసం శ్రీ అయ్యప్ప టూర్స్ ఆధ్వర్యంలో గురు స్వామి కె.సత్యప్రియ నేతృత్వంలో ప్రత్యేక యాత్రను నిర్వహిస్తున్నారు. ఈ యాత్ర 2025 డిసెంబర్ 1, 10, 18, 29 తేదీలతో పాటు 2026 జనవరి 6న తేదీల్లో బయలుదేరుతారు.ఈ యాత్రలో భక్తులు గొకర్ణ, ఇరుగంజి, మురుగేశ్వర్, కొల్లూరు, ఉడిపి, శృంగేరి,హరినాడ్, ధర్మ స్థలి, కుక్కి, గురువాయూర్, ఏరిమేలి, పంభ, సన్నిధానం, మదురై, శ్రీరంగం, అరుణాచలం, కంచి,తిరుపతి, శ్రీశైలం,హైదరాబాద్ ప్రాంతాలను దర్శించనున్నారు. శ్రీ అయ్యప్ప టూర్స్,శ్రీ అయ్యప్ప పూజ స్టోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ యాత్రకు సంబంధించి వివరాలు నమోదు కోసం **ఫోన్ నెంబర్: 80196 95959, 79957 92539, 91824 05353** నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు గురు స్వామి జి.పాలచంద్రారావు తెలిపారు.యాత్రికుల సౌకర్యార్థం వసతి, భోజనం, దర్శన ఏర్పాట్లు సమగ్రంగా చేయబడ్డాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

# నేడు ఇంద్రారెడ్డి కాలనీ దొడ్డి వద్ద ఇందిరమ్మ జయంతి వేడుకలు -గడ్డం శేఖర్ యాదవ్

### ఇందిరమ్మ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన గడ్డం శేఖర్ యాదవ్



రాజేంద్రనగర్,నవంబర్ 18(నగరనిజం ప్రతినిధి): స్వర్గీయ భారత మాజీ ప్రధాని కాంగ్రెస్ నేత ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం నాడు శంషాబాద్ పరిధిలోని రాళ్లగూడ ఇంద్రారెడ్డి నగర్ కాలనీ వద్ద నిర్వహించ తలపెట్టిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని గడ్డం శేఖర్ యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం నాడు స్వర్గీయ భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంద్రారెడ్డి నగర్ దొడ్డి కాలనీ ఇందిరమ్మ విగ్రహం సెంటర్ వద్ద వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించిన తలపెట్టినట్లు శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఇంద్రా రెడ్డి కాలనీ దొడ్డి వద్ద దివంగత భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించాలని తలపెట్టినట్లు ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని గడ్డం శేఖర్ యాదవ్ పిలుపునిచ్చారు. పార్టీ నేతలు కార్యకర్తలు అంతా పెద్ద ఎత్తున తరలివచ్చి స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమాలను జయప్రదం చేయాలని శేఖర్ యాదవ్ పిలుపునిచ్చారు.

# నషా ముక్తి భారత్ అభియాన్ ప్రతి ఒక్కరి బాధ్యత - శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్

**మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంపై పోలీసు సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించిన ఏసీపీ శ్రీకాంత్ గౌడ్**





రాజేంద్రనగర్,నవంబర్ 18(నగరనిజం ప్రతినిధి):యువతకు మత్తు పదార్థాల నుండి విముక్తి కల్పించడంతో పాటు నిషా ముక్తి భారత్ కోసం పోలీసులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం నాడు నషా ముక్తి భారత్ రోజును పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో ఆర్.జి.ఐ.ఏ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్..... ప్రస్తుతం దేశాన్ని మత్తు పదార్థాల మాఫియా పట్టిపీడిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల నివారణ కోసం పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నప్పటికీ మాదకద్రవ్యాల వ్యాపారం చాప కింద నీరులా కొనసాగుతుండడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో భారతదేశాన్ని "నషా ముక్తి భారత్" అనే నినాదంతో యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పోలీస్ పై ఉందని శంషాబాద్ ఏసీ పీ శ్రీకాంత్ గౌడ్ గుర్తుచేశారు. పోలీసులు సామాజిక బాధ్యతగా భావించి మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణం కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ పోలీసులకు దిశా నిర్దేశం చేశారు. ఇప్పటికే గంజాయి అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతున్నట్లు ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ గుర్తు చేశారు. మాదకద్రవ్యాల నివారణ కోసం చర్యలు తీసుకుంటున్నప్పటికీ అక్కడక్కడా గంజాయి స్మగ్లర్లు తమ దందా సాగిస్తున్నారని, వీరి ఆట కట్టించడానికి పోలీసులు కంకణ బద్దులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో నషాముక్తి భారత్ అనే నినాదంతో దేశంలో మాధక ద్రవ్యాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ అభిప్రాయపడ్డారు.

**పోలీసుల చేత ప్రతిజ్ఞ చేయించిన ఏసీపీ శ్రీకాంత్ గౌడ్**

మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణం కోసం నషా ముక్తి భారత్ అనే నినాదంతో పోలీసు సిబ్బంది చేత శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ తో పాటు ఆర్.జి.ఐ.ఏ ఇన్స్పెక్టర్ బాలరాజ్, ఎస్సై శ్రీధర్, క్రైమ్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ (డీఐ) కిషన్ జీ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శంషాబాద్ జర్నలిస్ట్ మంచర్ల నర్సింగ్ రావు ను పరామర్శించిన కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్

**జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో పాటు జర్నలిస్ట్ నర్సింగ్ ను లిమ్స్ ఆసుపత్రిలో పరామర్శించిన కాంగ్రెస్ నేత గడ్డం శేఖర్ యాదవ్**







రాజేంద్రనగర్,నవంబర్ 18(నగరనిజం ప్రతినిధి):గుండె పోటుతో తీవ్ర అనారోగ్యానికి గురైన మంచర్ల నర్సింగ్ రావు ను తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పరామర్శించారు. జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో పాటు శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ సైతం జర్నలిస్ట్ నర్సింగ్ రావు ను శంషాబాద్ లిమ్స్ ఆస్పత్రి లో కలిసి పరామర్శించారు. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ ప్రాంతానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ వి6 మరియు వెలుగు రిపోర్టర్ మంచర్ల నర్సింగ్ రావు ఇటీవల గుండె పోటు తో తీవ్ర అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో పాటు శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ తదితర కాంగ్రెస్ నేతలు శంషాబాద్ లోని లిమ్స్ ఆస్పత్రిని సందర్శించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రిపోర్టర్ మంచర్ల నర్సింగ్ రావు ను పరామర్శించారు. గత నాలుగైదు రోజులుగా హైదరాబాద్ బంజారాహిల్స్ లోని స్టార్ ఆసుపత్రిలో చికిత్స పొందిన జర్నలిస్ట్ నర్సింగ్ రావు ను..... ఆయన కుటుంబ సభ్యులు సోమవారం రాత్రి శంషాబాద్ లోని లిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అయితే ప్రజా సమస్యల వెలికితీతలో నిత్యం తలమునకలై ఉండే జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు.

# ఎన్జీవోస్ కాలనీ ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఘనంగా లక్ష దీపోత్సవం



ఎల్ బి నగర్, నవంబర్ 18, (నగర నిజం) బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయంలో కార్తిక మాస లక్షదీపోత్సవ కార్యక్రమం మంగళవారం అత్యంత భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణాన్ని శతాదిక దీపాలతో అలంకరించడంతో వాతావరణం ఆధ్యాత్మికంగా మారి భక్తుల సందడి కనిపించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరయ్యారు. వారు ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయ మహాదేవుని ఆశీర్వాదాలు పొందారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సందర్శనతో కార్యక్రమం మరింత శోభాయమానమైంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రామ్ రెడ్డి, నారాయణ, కృష్ణారెడ్డి, శ్యాం కుమార్, వీరస్వామి గౌడ్, ఆర్.కే. రెడ్డి, అలాగే పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, నాయకులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.


# దూడల వెంకటేష్ గౌడ్‌ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**ఘనంగా నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు**
**వెంకటేష్ గౌడ్ కు అభినందనలు తెలిపిన పలువురు నేతలు**




రాజేంద్రనగర్,నవంబర్ 18(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ కు చెందిన నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం నాడు తన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని  రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్న దూడల వెంకటేష్ గౌడ్....ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దూడల వెంకటేష్ చేత కేక్ కట్ చేయించి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. మరోవైపు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు ఆయన. మరోవైపు శంషాబాద్ మాజీ సర్పంచ్, పార్టీ సీనియర్ నేత ఆర్ గణేష్ గుప్తా, సీనియర్ నేత కొడిగంటి చంద్రారెడ్డి,శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, బాజీ కౌన్సిలర్లు చెన్నం అశోక్, మేకల వెంకటేష్ ముదిరాజ్, పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్, ఉప్పునుంతలఅజయ్, జహంగీర్ ఖాన్, జీవై సంతోష ప్రభాకర్, చేవెళ్ల కవితా ప్రసాద్ తదితర నేతలు  నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శాలువా కప్పి అభినందించారు.

# కురుమ యువ చైతన్య సమితి 2025 నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక



ఉప్పల్, 18 నవంబర్ 2025, (నగర నిజం) :ఉప్పల్ పోచమ్మ దేవాలయం లో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యం లో నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశం లో అన్ని జిల్లాల నాయకులు కలిసి నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. సమావేశం లో రాష్ట్ర అధ్యక్షుడిగా కుండె వెంకటేష్ కురుమను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా గొరిగె నర్సింహా కురుమను, గౌరవ సలహాదారుడిగా కౌడే పోచయ్య కురుమను, గౌరవ న్యాయ సలహాదారుడిగా నోముల ప్రసన్న కుమార్ కురుమను నియమించారు. పెద్దల ఆధ్వర్యం లో కమిటీ ప్రమాణ స్వీకారం నిర్వహించారు.రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొల్లు రమేష్ కురుమ, కొత్తూరి చంద్రమౌళి కురుమ, మీస సత్యనారాయణ కురుమ, ఎల్లమ్మల కృష్ణ రాజు కురుమలు ఎంపికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా గౌడ రాజ్ కుమార్ కురుమ, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కానుగంటి వెంకటేష్ కురుమ, కోశాధికారిగా రావుల ఐలయ్య కురుమ, రాష్ట్ర కార్యదర్శిగా మందుల సైదులు కురుమ, బండ శ్రీకాంత్ కురుమ, కోదూరి అశోక్ కురుమలను ప్రకటించారు. ప్రచార కార్యదర్శిగా నియామకం జరిపారు.కురుమ యువ చైతన్య సమితివర్కింగ్ ప్రెసిడెంట్ గా నల్గొండ జిల్లా బండారు శంకర్ కురుమ ఎంపికయ్యారు. రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా ఈ సమావేశం లో ఖరారు చేశారు.ఎన్నికల అనంతరం భారతదేశం లో కులం కోసం నిరంతరం పని చేస్తామని, తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడ సమస్య తలెత్తినా %ఖ్జూ% నిలబడుతుందని రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు.



NN
NEWS
నగరనిజం